# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 13 అక్టోబర్, 2021.

---

కృష్ణా జలాల యాజమాన్య బోర్డు పరిధిలోకి శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల క్రింద ఉన్న అవుట్‌లెట్‌లను తీసుకురావడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినట్లుగా మీడియాలో వార్తలొచ్చాయి. మీడియాలో వచ్చిన వార్తలపై వాస్తవాలు వెల్లడించవలసిందిగా సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

కృష్ణా – గోదావరి జలాలపై గతంలో కేంద్ర జలశక్తి శాఖ తీసుకున్న నిర్ణయాన్ని పున:పరిశీలించకుండా ఒక సమగ్రమైన అవగాహన లేకుండా శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను అప్పగించడం వలన భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నమవుతాయి. జలాల పంపిణీపై పర్యవేక్షణ వేరు, మొత్తం నదీజలాలపై కేంద్ర ఆధిపత్యం వేరు. ఈరెండు ప్రాజెక్టుల జలాల పంపిణీ పర్యవేక్షణకి బోర్డు పరిమితం కావాలి. మొత్తం నదీ జలాలపై కేంద్ర ప్రభుత్వం ఆధిపత్యాన్ని తిరస్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి